# అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు

తొర్రూరు, అక్టోబర్ 17: మండల కేంద్రంలోని ఆలయాలు, భక్తమండలి ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సాయినగర్‌లో, వివేకానంద ఆడిటోరియం వద్ద, శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తూ, తీర్థ ప్రసాదాలు అందజేశారు. శివాలయంలో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం వాసవీ మాతను అన్నపూర్ణా దేవిగా అలంకరించి, కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. బుధవారం అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిస్తారని, సాయంత్రం సామూహిక కుంకుమ పూజ ఉంటుందన్నారు. 19న బాలా త్రిపుర సుందరీ దేవిగా, 20న సరస్వతిదేవి అలంకరణలో, 21న లలితా త్రిపుర సుందరీ దేవిగా, 22న దుర్గాదేవి, 23న రాజరాజేశ్వరీ దేవిగా అలంకరించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. రమేశ్‌శర్మ, శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చలువాది సత్యనారాయణ, ఉప్పల నాగేశ్వరరావు, బిజ్జాల నారాయణ, ఎంపీ రాజేశ్వరి, చలువాది అనుపమ, ఉప్పల పద్మావతి, ఇమ్మడి రాంబాబు, భక్తులు గుమ్మడవెల్లి రమేశ్, చంద్రకళ, డీ నాగశివప్రసాద్, దొడ్డ దామోదర్, బిజ్జాల హరిశంకర్, నాగలక్ష్మి, దారం శ్రీలత, శ్వేత, సరిత పాల్గొన్నారు.

కురవి: కురవి, సీరోలు మండలాల్లో గ్రామగ్రామాన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం దుర్గాదేవి అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు అమ్మవారిని కూరగాయలతో అందంగా అలంకరించారు. అన్నప్రసాదాలను వితరణ చేశారు.

డోర్నకల్: మండలంలోని మండపాల్లో మూడో రోజు దుర్గాదేవి అన్నపూర్ణా దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.



తొర్రూరు: అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



కేసముద్రం: కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

గార్ల: మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బొబ్బిలిశెట్టి నర్సింహహారావు, బొబ్బిలిశెట్టి కృష్ణ ఆధ్వర్యంలో వెయ్యి మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

### దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

కేసముద్రం: ఆర్యవైశ్య భవనంలో వాసవిమిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మంగళవారం దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో చిలంచర్ల సతీశ్, ఓమ సంతోష్, శ్రీరాం చంద్రన్‌కుమార్, శుభోదయ రమేశ్, భోనగిరి శ్రీధర్, మాలె రవి, లెంకలపల్లి సంతోష్, శ్రీరాం కిరణ్, బోనగిరి శ్రీకాంత్, ప్రసాద్, సుగుణాసాగర్, బోగోజ్ వేణుగోపాలచారి, సామల రమేశ్ తదితరులు ఉన్నారు.

నర్సింహులపేట: మండలంలోని గ్రామాల్లో అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. దుర్గాయూత్ సభ్యులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని బెస్తబజార్‌లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్నేహ భారత్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

మరిపెడ : మరిపెడ, గుండెపూడి, పురుషోత్తమయగూడెం, తాళ్ల ఊకల్, ఎల్లంపేట గ్రామాల్లో దుర్గాదేవి మంగళవారం అన్నపూర్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు సముద్రాల లక్ష్మీ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో భక్తులతో సామూహిక లలిత సహస్రనామ పారయణం చేశారు. భక్తులకు హరిప్రసాద్, మల్లారెడ్డి ప్రసాదం అందజేశారు.



నెల్లికుదురు: తిరుపతి దేవస్థానంలో పూజలు చేస్తున్న సర్పంచ్ శారదా హన్మనాయక్

## పేదల పెన్నిధి ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఇనుగుర్తి, అక్టోబర్ 17: పేదల పెన్నిధి మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అని బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బానోత్ శంకర్‌నాయక్ బీఫాం తీసుకున్న సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అనంతరం మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, జన హృదయ నేత శంకర్‌నాయక్ గెలుపు ఖాయమని, 50వేల మెజార్టీ లక్ష్యంగా పని చేస్తామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన శంకర్ నాయక్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరాడు.



ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మహేందర్‌రెడ్డి

### శంకర్‌నాయక్ గెలవాలని సర్పంచ్ పూజలు

నెల్లికుదురు: మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలువాలని మండలంలోని హనుమాన్‌తండా గ్రామ సర్పంచ్ గుగులోత్ శారదా హన్మనాయక్ తిరుపతిలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న శంకర్ నాయక్ మళ్లీ గెలవాలని దేవున్ని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. వార్డు సభ్యులు, గ్రామస్తులు సత్తయ్య, సతీశ్, మంగి, రమేశ్, నవీన్, గణేశ్ పాల్గొన్నారు.

## కరాటేలో విద్యార్థుల ప్రతిభ



బంగారు పతకాలు సాధించి విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 17: మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 8నుంచి 16 వరకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన 3వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ కరాటే సిస్టర్స్ అకాడమీకి 2 బంగారు, 5 వెండి పతకాలు సాధించినట్లు కరాటే సిస్టర్స్ కోచ్ జావిద్ పేర్కొన్నారు. అండర్-17లో సాహ తబస్సుమ్‌కు బంగారు పథకం, అండర్-19లో ఆయిషా తస్నింకు బంగారు పతకం, అండర్-8లో హరిచరణుకు వెండి, అండర్-10లో సామ్యూల్, మణితేజకు వెండి, అండర్-12లో ఊతమ్‌క్రిష్, ఉదయ్‌శ్రీ వెండి పతకం సాధించినట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న శ్రీధర్

కేసముద్రం, అక్టోబర్ 17: కేసముద్రం విలేజి గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గడ్డం మురళి కుటుంబ సభ్యులను మంగళవారం కోఆప్షన్ సభ్యులు బోనగిరి శ్రీధర్ పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మురళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా గ్రామానికి చెందిన యువకులు రూ.10,500 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సట్ల శివభరత్, సోమేశ్వర్, కొలిపాక ఉమాశంకర్, ప్రహసిత్, కశరబోయిన కుమార్, కాటం సుజిత్‌రెడ్డి, ఓంనమశివాయ ఉన్నారు.

## 21న డోర్నకల్‌లో మండల సభ

డోర్నకల్, అక్టోబర్ 17: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 21న ఉదయం 11 గంటలకు ఎంపీపీ ధరంసోత్ బాలూ నాయక్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చలపతిరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖ అధికారులు తమ నివేదికతో సకాలంలో హాజరు కావాలన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జడ్జి

కేసముద్రం, అక్టోబర్ 17: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ జడ్జి సురేశ్ అన్నారు. మండలంలోని తాళ్లపూసపల్లి, అన్నారం గ్రామాల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. భూమి, మహిళలు, బాలకార్మికుల కేసులపై చట్టాలను తెలుసుకోవాలని సూచించారు. ఫోన్‌లో అసభ్యకర మెసేజ్‌లు చేయడం, వాటికి సంబంధించి శిక్షల గుర్తించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యువకులు సెల్‌ఫోన్‌ను సక్రమంగా వినియోగించుకుంటే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా జడ్జిని సొసైటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రావుల రవిచందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు గొర్రె వెంకన్న, నరేటి సత్తయ్య, గౌండ్ల యాదగిరి, కాలేరు మల్లయ్య, మొగులగాని సుధాకర్, రామ్మూర్తి ఉన్నారు.




జడ్జి సురేశ్‌ను సన్మానిస్తున్న సొసైటీ సభ్యులు

## నిషేధిత వ్యాపారాలు చేస్తే చర్యలు

గంగారం: ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలు చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై దిలీప్ హెచ్చరించారు. మండలంలోని జంగాలపల్లి, తాళ్లగుంపు గ్రామాల్లో పోలీస్ సిబ్బందితో కలిసి అక్రమంగా నిల్వచేసిన 300 లీటర్ల బెల్లం పానకం, 16లీటర్ల గుడంబాను స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం చింతగూడెం గ్రామంలో రూ.7,550 విలువైన మద్యంను స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత వ్యాపారాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. పలువురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సాంబయ్య, నాగరాజు, పాపారావు పాల్గొన్నారు.

### గుడుంబా స్థావరాలపై దాడులు

దంతాలపల్లి: మండలంలోని గున్నెపల్లి శివారు పాండ్య తండాలో దంతాలపల్లి పోలీసుల ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఎస్సై రమేశ్‌బాబు మాట్లాడుతూ.. తండాలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి దాడులు చేసి 500లీటర్ల బెల్లపానకాన్ని ధ్వంసం చేశామన్నారు. 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



గంగారం: గుడుంబా, పానకాన్ని చూపుతున్న ఎస్సై దిలీప్

గార్ల: అంజనాపురం తండాలో పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. అంగోత్ పేరి ఇంట్లో 20 లీటర్ల గుడుంబా, 250 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

## నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 17: జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నేడు ఉదయం 11 గంటలకు జడ్పీ చైర్‌పర్సన్ బిందు అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో రమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జడ్పీ గౌరవ సభ్యులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

## రహదారులపై చెత్త వేసిన ఏడుగురికి జరిమానా

**మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి**

మహబూబాబాద్, అక్టోబర్ 17: రహదారులపై చెత్త వేసిన ఏడుగురు షాపుల నిర్వాహకులకు రూ.18వేల జరిమానా విధించినట్లు మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ కటంగూరి ప్రసన్నారాణి తెలిపారు. మంగళవారం డ్రైడే కార్యక్రమాల్లో భాగంగా కమిషనర్ ఆదేశాలతో అధికారులు రహదారులపై చెత్త వేసే వారిపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. పరిశుభ్రత పాటించకపోవడంతో పాటు రహదారులపై చెత్త వేసే వారికి రూ.18 వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో ప్రజలు, షాపుల నిర్వాహకులు పరిశుభ్రత పాటించాలన్నారు. అపరిశుభ్రతతోనే అంటు వ్యాధులు వస్తాయన్నారు. ఇకపై నిత్యం రహదారులపై చెత్త వేసే వారిపై స్పెషల్ డ్రైవ్ ఉంటుందని, వారిపై మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీహరి, రాజేశ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.